




# కొంటె ప్రశ్నలడిగేవారిపై పన్నీరు 'ఫన్' నీరు

1.దర్యాప్తునడ్డుపెట్టి సూరీడుని ఆపలేరు. ఏమంటారు?

అంతా రాజముద్ర ప్రభావం..! 'చెయ్యి' పెద్దదైతే సమస్యే లేదు..!

2.'సరస'మైన కథలో మీ పాత్రేమైనా ఉందా?

అంత డీప్(పెప్) విషయాలు నాకు తెలియవు..

3.'ము...ముద్దంటే చేదా? శిల్ప -గెరే ముద్దుకి అంత గొడవెందుకు?

ఒక 'స్టేజ్' కి వచ్చాక 'గేర్' మారిస్తే ఇలాంటి గండాలు తప్పవు మరి..

4.ఇడుపులపాయతో వై యస్ పరువు పాయే. కామెంట్ ప్లీజ్

అన్ని త్యాగాల్లోకి 'పరువు' త్యాగం మిన్న..

5..'నా వయసు పన్నెండు. నేను మా క్లాస్ మేట్ ఒక అమ్మాయిని గాఢంగా ప్రేమిస్తున్నాను. ఇద్దరం పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాం. మా వాళ్ళు ఇంట్లో ఒప్పుకోవటంలేదు. ఇప్పుడేంచేయాలో మీరు చెప్తారా'?

బాలకార్మికుల చట్టం దీనికీ వర్తిస్తే బావుంటుంది..

6.మందు - విందు - పొందు ఈ మూడింటిలో మీకేదిష్టం?

మీరు మరీ అలా అడిగితే నేనే'మందు'ను?

7.అవధానంలో హాస్యముండొచ్చు కానీ, హాస్య మే అవధానమెట్లా అవుతుంది హాస్యావధానిగారూ?

నవ్వుకోసం నా ఏడుపు నాది..ఆ సమస్య మీ కెందుకు?

8."నరికెయ్ రా..నలిపెయ్ రా..దున్నెయ్ రా.. దోచేయ్ రా.." నేటి పాటలపై ఓ వ్యంగోక్తి విసరండి.

ఏ పాట‘అర్థ‘మైనా ‘దోచెయ్య‘మనే!

9. మండలి ఎన్నికలకి కూడా పెద్దలు మందు పోసారటగదా!

అంతా ‘మం(వ) దే‘ అని తెలియడానికేమో..!

10. ‘ఎక్కడైనా బావ కాని వంగ తొట దగ్గర మాత్రం కాదు‘ ఏం? వంగ తోట దగ్గర మాత్రమెందుకు కాదు?

‘వన్‘ కాయ ఐనా ఇవ్వాల్సి వస్తుందనీ.!

12.చంద్రబాబు మూడో ఫ్రంట్ ప్రయత్నాలు వి‘జయ‘ మంతమైనట్లేనా?

జయప్రద, జయలలిత కలిస్తే కాకుండా వుంటాయా..!?

13. అల్లసాని వారికి బొత్తిగా కామన్ సెన్స్ లేదు. మీకు ఎక్కడైనా ‘ప్రవరాఖ్యుడి లాంటి వాడు తారసపడ్డాడా?

ఆయన సంగతి నాకెందుకు గానీ వరూధిని కనబడితే చాలని చూస్తున్నా..

14. మన ఋషులు 5000 సంవత్సరాలు తపస్సు చేసారంటారు కదా! అంత కాలం ఎలా బతికేవారంటారు?

చచ్చినట్లు..!

15. దేశం ఎటు దూసుకుపోతుంది?

గోల్(మాల్) వైపు...!

చిలిపి ప్రశ్నలకి హాస్యబ్రహ్మ, హాస్యావధాని శంకరనారాయణగారి నుంచీ కొంటె సమాధానాలు తెలుసుకోవాలని ఉందా!? ఇంకా ఆలశ్యమెందుకు.. మీ చిలిపి ప్రశ్నల్ని **editor@koumudi.net** కి వెంటనే పంపించండి..!!